అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 18 జూలై 2025 పేజీలు : 04

- వణుకువారిపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- మిట్టపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర కు నీరాజనాలు పలికిన విద్యార్థులు

పిల్లలూ.. కిరణజన్య సంయోగ క్రియ అంటే ఏమిటి ?

విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఎమ్మెల్యే

ఓబులదేవరచెరువు , జూలై 17, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మిట్టపల్లి పంచాయతీలో ఇంటింటికి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వణుకువారిపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం లో స్థాన విలువలు ,సైన్సులో కిరణజన్య సంయోగ క్రియ అనగా మొక్కలు సూర్యకాంతి సమక్షంలో వాతావరణం లోని కార్బన్ డయాక్సైడ్ ని వినియోగించుకొని పిండిపదార్థాలను తయారుచేసే జీవ రసాయనిక చర్య అన్నారు. ఈ జీవరసాయన ప్రక్రియలో మొక్కలు సూర్యకాంతి శక్తిని వినియోగించుకొని కార్బన్ డయాక్సైడ్, నీటిని ఆక్సిజన్, పిండి పదార్థాలుగా మారుస్తాయన్నారు. మొక్కల పత్రముల కణములలో గల హరితరేణువు (క్లోరోప్లాస్టు) అనే కణాంగం లో జరుగును అని హరితరేణువులో ఉండే పత్రహరితం అనే వర్ణద్రవ్యం కాంతిని గ్రహించడానికి ఉపయోగపడుతుందనీ విద్యార్థులకు బోధించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని అక్కడున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు వినూత్నమైన రీతిలో విద్యాబోధన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మిట్టపల్లి ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు.

మెజార్టీ సభ్యులున్నా.. ఎంపీపీ గెలిపించుకోలేక పోయావు

- ధైర్యం ఉంటే మీ ఎంపీటీసీలపై నమ్మకం ఉంటే ఎందుకు రాలేదు - మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

- 8 నెలల్లో ఎన్నికలు వస్తాయి.. మేమేందుకు పోటీలో ఉంటాం - నెల రోజులుగా ఏ కలుగులో దాక్కున్నావో చెప్పాలన్న సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జులై 17 ప్రభాతవార్త

రామగిరి మండలంలో మెజార్టీ బలం ఉన్నా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీపీ ఎన్నిక కోరం లేక 3వ సారి వాయిదా పడిన నేపథ్యంలో తన మీద చేస్తున్న విమర్శల మీద ఎమ్మెల్యే సునీత ఘాటుగా స్పందించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంపీపీ ఎన్నికకు 3సార్లు నోటిఫికేషన్ వచ్చిందన్నారు. ఎన్నిక జరిగిన ప్రతిసారి తన ఎంపీటీసీలను తానే బలవంతంగా క్యాంపులకు తరలించుకుని, ఆ తర్వాత తామేదో చేసినట్టు ప్రకాష్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారన్నారు. మా సొంత మండలంలో దౌర్జన్యాలు చేస్తున్నారంటూ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మెజార్టీ సభ్యులు మీ వైపు ఉన్నప్పుడు, వారి పై నీకు నమ్మకం ఉంటే, ఎందుకు ఎంపీపీ ఎన్నికకు హాజరు కాలేదని నిలదీశారు. సొంత పార్టీ ఎంపీటీసీలపైనే నీకు నమ్మకం లేక నువ్వు డ్రామాలు ఆడటం, గొడవలు సృష్టించడం అందరికీ తెలుసన్నారు. పైగా మేమేదో విఫలమయ్యా మన్నట్టుగా మీ కరపత్రికలో విష ప్రచారం చేసుకుంటున్నావంటూ విరుచుకుపడ్డారు. బలం ఉండి కూడా ఎంపీపీ గెలుచుకోలేని చేతకాని వ్యక్తిగా నువ్వు మిగిలిపోయి, అందులో మా విఫలయత్నం అంటూ ప్రచారం చేసుకుంటున్నావన్నారు. ఈ ఎంపీపీ స్థానాన్ని మేము కైవశం చేసుకోవాలనుకుంటే ఏరోజో తమ చేతుల్లో తీసుకునేవాళ్లమన్నారు. ఎంపీపీ గెలుచుకోవడం వలన తమకు అదనంగా వచ్చేది కానీ, పోయేది కానీ ఏమీ లేదన్నారు. పైగా మరో 8నెలల్లోపు ఎన్నికలు వస్తుంటే కొత్తగా దీనికి ఎందుకు ప్రయత్నిస్తామని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో గొడవలు సృష్టించి నీతో పాటు మీ పార్టీ కార్యకర్తలను కూడా కేసుల్లో ఇరుక్కునేలా చేశావన్నారు. నువ్వు ఇప్పుడు వారిని కూడా పదిలేసి పారిపోయావని మీ పార్టీ నాయకులపై అది నీకున్న చిత్తశుద్ధి అని అన్నారు. ధైర్యంగా ఏ కలుగులో దాక్కున్నావో బయటకొచ్చి మాట్లాడు అంటూ సవాల్ విసిరారు. కేసులకు భయపడి పారిపోయే నీకు మా గురించి మాట్లాడే స్థాయి ఉందా అంటూ ఎమ్మెల్యే పరిటాల సునీత నిలదీశారు.

మహిళలను గౌరవించలేని వ్యక్తి వైఎస్.జగన్

- మద్యం కుంభకోణంలో విచారణకు జగన్ సహకరించాలి - సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్

దివ్యాంగునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

కదిరి, జులై 17 ప్రభాతవార్త

మహిళలను గౌరవించలేని వ్యక్తి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వార్డులోకి ప్రవేశించగానే మహిళలు హారతులు పడుతూ కార్యకర్తలు, నాయకులు బాణాసంచాలు పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ అక్కడి సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు తన దృష్టికి వస్తే అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు నేర్చుకుంటే మంచిదని, తెలుగు ప్రజలంతా సంతోష పడుతారని హితవు పలికారు. కృష్ణ జడ్పి చైర్పర్స న్‌కు సలహా ఇస్తున్న చెల్లి అని జగన్ పిలిస్తే తండ్రినో, బంధు వులనో చంపే స్తారని జాగ్రత్తగా ఉండాల న్నారు. మహిళలను గౌరవిం చలేని వ్యక్తి వైఎస్ .జగన్ అని సొంత బాబాయ్‌ని హత్య చేస్తే పట్టించుకోలేదన్నారు. వివేకా నంద కుమార్తె సునీత రెడ్డి దర్యాప్తులో జాప్యం జరుగుతోందని, శాసనసభ్యులకు లేఖ రాసిందన్న విషయాన్ని గుర్తించుకుంటే బాగుంటుందన్నారు. కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేసి సొంత బాబాయ్‌ని హత్య చేసిన చరిత్ర జగన్‌ది అన్నారు. మాజీ మంత్రి టిడిపి నేత పరిటాల రవిని హత్య చేస్తే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి తన కుమారున్ని తన ఛాంబర్‌కు పిలిపించుకుని సిబిఐతో విచారణ చేయించారని గుర్తు చేశారు. మద్యం కుంభకోణంలో విచారణకు జగన్‌మోహన్‌రెడ్డి సహకరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు మురళీకృష్ణ, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, వార్డు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వచ్చే వారంలో ఉరవకొండ, తాడిపత్రిలో

ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం

-వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జులై 17 ప్రభాతవార్త

ఏపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజనపై 5 సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో వచ్చే వారంలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. వచ్చే వారంలో వాటి ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా పూర్తి చేస్తామన్నారు. సిఐఐ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన భవనాన్ని గుర్తిస్తున్నామని తెలియచేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ ఆశోక్‌కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జెడ్‌పి సిఇఓ శివశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపిఐఐసి మేనేజర్ మల్లికార్జున, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఫైర్

- దండిగా డబ్బులు తీసుకోవడం వల్లే అవినీతిపై స్పందించలేదు

- కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ చెప్పినా పనులు చేయడం లేదు - ఎట్లా చేయరో నేను చూస్తా అంటూ జెసి ఆగ్రహం

మాట్లాడుతున్న జె.సి.ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జులై 17, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హల్ చల్ చేశారు. తనదైన శైలిలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై నోరు పారేసుకున్నారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని బూతులు తిడుతూ గూండా గిరి చేశారు. ఇవాళ జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పంచాయతీ రాజ్ కార్యాలయానికి వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి తాను చెప్పిన పనులు చేయలేదంటూ డీపీఓ నాగరాజు నాయుడుపై చిందులు తొక్కారు. దండిగా డబ్బులు తినడం వల్లే మంత్రి, జిల్లా అధికారులు చెప్పినా తాడపత్రిలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.. వివరాల్లోకి వెళ్తే తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో డిపిఓ నాగరాజు నాయుడు ను కలిసేందుకు అనంతపురం డిపిఓ ఆఫీస్ వద్దకు వెళ్లి డిపిఓ కోసం డిపిఓ నాగరాజు నాయుడు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓ సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వెళ్లాలని తెలుసుకొని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి డిపిఓ కార్యాలయం వద్ద నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వద్దకు వచ్చారు.. అక్కడ ఆఫీసులో కొద్దిసేపు డిపిఓ తో జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్టు తెలిసింది. మీడియా వారిని లోపలికి పంపకపోవడం వల్ల లోపల చర్చ ఏమి జరిగింది? జేసీ ప్రభాకర్ రెడ్డి ఏమి అడిగారూ అందుకు డిపిఓ ఏం సమాధానం ఇచ్చారు అన్నది తెలియదు.. అయితే ఆ చర్చలో నుంచి డిపిఓ బయటికి రావడంతో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అగ్రో వ్యక్తం చేస్తూ బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా డిపిఓపై జేసీ ప్రభాకర్ రెడ్డి చిందులేస్తూ మీడియాతో అక్కడే మాట్లాడారు.. తాడపత్రి లో బాగా అవినీతి జరిగిందని ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, కలెక్టర్ , మంత్రి ఆదేశాలు చేసినప్పటికీ డిపిఓ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పుడొస్తా అప్పుడు వస్తా అంటూ సమాధానం చెబుతూ జిల్లా పంచాయతీ అధికారి దాటవేస్తున్నాడని ఆయన ఆరోపించారు. వాళ్లతో దండిగా డబ్బు దినడం వల్లే ఏప్రిల్ నుంచి నేను అడుగుతున్న పట్టించుకోవడంలేదని, ఈరోజు విషయం చెబుతుంటే నా వద్ద నుంచి లేచి వస్తున్నాడని, వాళ్లపై ఎట్ల చర్యలు తీసుకోరో నేను చూస్తానంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమనుకుంటున్నావ్.. నువ్వు లక్షలు తిన్నావ్.. నేను చెబితే పనులు చేయవా.. నేనేంటో చూపిస్తానంటూ డడిపిఓపైఇష్టానుసారం జేసీ ప్రభాకర్ రెడ్డి పరుషపదజాలంతో అందరి ముందు దూషించారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారి ంది.. ఇదిలా ఉండగా తాడపత్రి ప్రాంతంలో కొన్ని వెంచర్స్ కు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం వారు ఇచ్చిన అనుమతులు విషయంలో అవినీతిపైన తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పట్టు పట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనుమతి ఇచ్చిన కొన్ని వెంచర్లపై చర్యలు తీసుకోవాలని, కొత్తవాటికి అనుమతి ఇవ్వాలని తదితర విషయాల పైన జెసి ప్రభాకర్ రెడ్డి డిపిఓ తో వాదించినట్లు సమాచారం. ఇందులో భాగంగా మరికొంత గడువు ఇవ్వాలని డిపిఓ అడిగినట్లు , దీంతో జెసి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.. ఇంకా ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది..

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే అమిలినేని

పదేళ్లు గ్రామాలను పాలకులు పట్టించుకోలేదు ఎమ్మెల్యే అమిలినేని - ఈ నెలలోనే రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుకీభవ నగదు జమ

- రైలు ప్రమాదంలో మృతి చెందిన జవాన్ లక్ష్మన్న కుటుంబాన్ని పరమార్శించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన నాయకులు

తల్లికి వందనం అందుకున్న వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బ్రహ్మసముద్రం, జూలై 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలు సుకునేందుకే ఇంటింటికి పర్యటన చేస్తున్నానని ఎమ్మెల్యే అమి లినేని సురేంద్ర బాబు అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొ న్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పోలే పల్లి గ్రామంలో కార్యక్రమంకు వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ప్రజ లు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు పోలేపల్లి గ్రామంలో భక్త కనక దాసు వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసిన అనంతరం ప్రజల నిర్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే మీ సమస్యలైనా ధ్యేయంగా పనిచేస్తానని ఎన్నికల్లో మీకు ఇచ్చిన మాట ప్రకారం వేపులపర్తి నుండి పోలేపల్లి వరకు రాగానే నిర్మాణం కోసం ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యాయంతో రహదారి మం జూరు చేయించానని అన్నారు ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్నా అధికారుల దగ్గరికి వెళ్లి పనులు చేయించుకోవాలని అధికారులు చేయని యెడల తమకు తెలియ జేయాలని అన్నారు అనంతరం గుండిగాని పల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలు ఇబ్బందులు తెలుసుకున్నారు అనంతరం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసు కునేందుకు ఇంటింటికి తెలు గుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలతో కలసి పాల్గొ నగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికా రు .తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాల వేసి ముందుకు సాగారు సందర్భంగా ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత పదేళ్లుగా గ్రామాలను పా లకులు పట్టిం చుకోకుం డా నిర్లక్ష్యం చేశారని, ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌక ర్యాలు లేకుండా గుంతల రహదారులతో ఇబ్బందులు పడ్డారని, నేడు వేపల పర్తి నుంచి బీటీ పీ వరకు రహదారి నిర్మాణం చేస్తామని తెలిపారు. రైలు కింద పడి చని పోయిన జవాన్ వడ్డే లక్ష్మన్న కుటుంబాన్ని పరమార్శించి వారి కుటు ంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, భార్యకు ఆర్థిక సాయంగా 50వేల రూపాయలను అందజేశారు.. ఎస్సీ కాలనీలో హరిజన తిప్పే స్వామి గుండె చికిత్స చేయించుకున్న ఆయన కుటుంబాన్ని పరమా ర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయం ఆందించి పింఛన్ మంజూ రు అయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ంలోని ముఖ్య నాయకులు ప్రజాప్రతి నిధులు అన్ని శాఖల అధికారులు మండల వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు డంపింగ్ యార్డులో బయోమైనింగ్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

- రూ.12.217 కోట్లతో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపుకు శ్రీకారం

- 7 డివిజన్లలో డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూలై 17 ప్రభాతవార్త

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో వున్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు శుక్రవారం బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్‌కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం 12.217 కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. శుక్రవారం ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో వుంచుకుని పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం 1.70 కోట్లతో ఈ పనులను చేపడుతున్నారు.

ప్రభుత్వ సేవలపై సంతృప్తి స్థాయి పెంచండి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జెసి

శ్రీ సత్య సాయి జిల్లా, జులై 17 , ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలపై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.

గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

వీసీ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ విజయానంద్ మాట్లాడుతూ...జీరో పావర్టీ, పి 4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి 4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా జిల్లాలో మిగిలిన వున్న గ్రామాలను కవర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి, ధర్మవరం, పెనుగొండ, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆనంద్ కుమార్, ఎస్ ఎస్ వి శర్మ, సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల జీఎం నాగరాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి డిడి సాంఘిక సంక్షేమ శాఖ శివ రంగ స్వామి డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి మైన్స్ డిడి పెద్దిరెడ్డి తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 17-07-2025 PM 10:37 Page 1

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

- ఎన్నో ఏళ్లుగా గుంతల రోడ్డుతో ఇబ్బంది పడ్డ ప్రజలకు నేడు విముక్తి - 1.20 కోట్లతో వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం

రహదారికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూలై 17 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు నాబార్డు నిధులు 1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకులు, ఆర్‌అండ్‌బీ, అధికారులతో కలసి భూమి పూజ చేశారు.ఎన్నో ఏళ్లుగా గుంతలు పడిన రోడ్డులోనే నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నేడు విముక్తి అలిగింది గత ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురైన రహదారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి వాటిని నిర్మిస్తున్నారు.రోడ్డుకు భూమి పూజ చేయడం త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వ్యవసాయ అభ్యున్నతి కోసమే సాగునీటి పథకాల గణన : తాసిల్దార్ బ్రహ్మయ్య

సాగునీటి పథకాల గణనపై శిక్షణ ఇస్తున్న అధికారులు

కనేకల్లు జూలై 17 ప్రభాతవార్త

రైతుల వ్యవసాయ అభ్యున్నతి కోసమే సాగునీటి గణన చేపట్టినట్లు తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 7వ చిన్న తరహా సాగునీటి పథకాల గణనకు సంబంధించి కనేకల్ మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు డివై ఎస్ ఓ, ఏఎస్ఓ క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ సాగునీటి పథకాల గణన చెరువులు కుంటలు అభివృద్ధి చేయడం కోసమే అన్నారు. రైతులకు వ్యవసాయ పరంగా అభ్యున్నతికి ఉపయోగపడతాయన్నారు. కావున రైతులందరూ ఏడవ చిన్న తరహా సాగునీటి పథకాల గణన కు సహకరించాలని తాసిల్దార్ రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య , డి వై ఎస్ ఓ సాంబ శివుడు , ఏ ఎస్ ఓ హేమావతి వీఆర్వో పవన్ కుమార్ గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

నూతన ఖాజీని అభినందిస్తున్న కలెక్టర్, కుల పెద్దలు

ముస్లిం వివాహాలకి ఖాజీ నియామకం

కనేకల్లు జూలై 17 ప్రభాతవార్త

కనేకల్ మండలానికి ముస్లిం మతానికి సంబంధించిన గవర్నమెంట్ ఖాజీని ప్రభుత్వం నియమించింది ఇందుకుగాను కనేకల్ పట్టణానికి చెందిన సయ్యద్ అబ్దుల్ వహాబ్ కాద్రి కుమారుడైన ఈసయ్యద్ ఖాజీం బాషాఖద్రినీ ప్రభుత్వము నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన సయ్యద్ ఖాజీమ్ భాషా ఖాద్రీ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుకి మేజర్ పంచాయితీ మాజీసర్పంచ్ షేక్ ఫక్రుద్దీన్ సబ్ ఫాతిమా బీ మాజీ ఎంపీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. నా మీద ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ముస్లిం మతానికి అనుగుణంగా నడుచుకుంటూ నాకు ఇచ్చిన పరిధిలోనే సేవ చేస్తానని అన్నారు.

రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీలకు నైరా విద్యార్థులు ఎంపిక...!

ధర్మవరం రూరల్ జూలై 17 ప్రభాతవార్త

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు సమీపంలో గల నైరా ఎరుడైట్ స్కూల్, చెందిన విద్యార్థులు చార్విక్ దేవ్ అండర్11గగన్ దీప్, అండర్11 ఫణి బాబు, అండర్14 నంద కిశోర్, అండర్14 లోచన్,అండర్ 17 రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 19, 20 , రెండు రోజులు పాటు కాకినాడలో జరుగు రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీల్లో కోచ్ భార్గవ్ పర్యవేక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ శ్వేతా అభినందిస్తూ పోటీల్లో విజయం సాధించాలని కోరారు.

రోల్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కోచ్ భార్గవ్

సొసైటీ డైరెక్టర్ గుంటిపల్లి నగేష్‌కు ఘనసన్మానం

-వానవోలు సహకార సొసైటీలో బాధ్యతలు స్వీకారం

గోరంట్ల, జూలై 17 ప్రభాతవార్త

నగేష్‌ను సన్మానిస్తున్న పార్టీ నాయకులు

గోరంట్ల మండలంలోని వానవోలు సింగిల్ విండో డైరెక్టర్‌గా నూతనంగా ఎంపికైన జనసేన పార్టీ నాయకులు గుంటిపల్లి నగేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కొత్త పాలకవర్గం బాధ్యతల స్వీకారంలో భాగంగా సహకార సొసైటీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నగేష్‌ను మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ సంతోష్‌కుమార్ నేతృతంలో పార్టీ నాయకులు చిలమత్తురి వెంకటేష్, జిల్లా కార్యదర్శి సురేష్, పాగుతోట వెంకటేష్, గాజుల రమేష్, శ్రీనివాసులు, గోవిందప్ప, తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

హోమియో హాస్పిటల్‌లో మందుల కొరత

ఒక్క డాక్టర్ మినహా మిగతా సిబ్బంది లేరు

ఔషధాల లేమితో రోగుల అగచాట్లు

సత్య సాయి జిల్లా(వైద్యము) జూలై 17 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిలో ఔషధాల కొరత తీవ్రంగా తలెత్తింది. గత ఐదు నెలలుగా రోగులకు అవసరమైన హోమియో మందులు అందుబాటులో లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో కేవలం డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తూ, ఒక్కరే అన్ని బాధ్యతలు భుజాన వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తోంది.ఔషధాల లేమిపై ప్రజలు ప్రశ్నించగా, డాక్టర్ స్పందిస్తూ నేను ఇక్కడ బాధ్యతలు తీసుకుని ఆరు నెలలు మాత్రమే కావస్తోంది, అప్పటినుండి మందులు ఏవి రాలేదని ఉన్న మందులతోనే సేవలందిస్తున్నామన్నారు. ఈ అంశాన్ని డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లాం. కానీ ఇప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో త్వరలో ఆయుష్ ఆర్.డి దృష్టికి కూడా తీసుకెళ్లబోతున్నాం," అని తెలిపారు. ఇటువంటి సమాధానాలపై ప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఔషధాల సరఫరా పునరుద్ధరించాలి, అవసరమైన సిబ్బందిని నియమించాలి. సాయిబాబా నడయాడిన పుణ్యక్షేత్రంలో దేశంలోని అనేక ప్రాంతాల నుండి భక్తులు మహాసమాధి సందర్శనా కొరకు చాలామంది వస్తుంటారు. ఇలాంటి పుణ్యక్షేత్రాలలోనే ఆరోగ్య సేవలు ఇలా కుంగిపోవడం బాధాకరం, అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు వైసిపి మండల విస్తృతస్థాయి సమావేశం

చిలమత్తూరు, జూలై 17 ప్రభాతవార్త

మండలంలోని మరవకొత్తపల్లి సమీపంలోని విరాట్ ప్యాలెస్‌లో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు వైసిపి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని వైసిపి సమన్వయకర్త టిఎన్ దీపిక అధ్యక్షతన నిర్వహించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరన్ హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. హాజరైన వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు.

గుత్తిలో పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 17 ప్రభాతవార్త

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో జూలై 21న చేపట్టనున్న చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్మా అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, మదన్, మల్లి, కుళ్లాయప్ప, చక్రపాణి, దాదాసాహెబ్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

గుత్తి, జూలై 17 ప్రభాతవార్త

కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగం కార్మికులు చేపట్టిన సమ్మె 5వ రోజు చేరింది. గురువారం కార్మికులు ర్యాలీ నిర్వహించి గాంధీచౌక్ వద్ద ధర్నా చేశారు. వీరికి మద్దతుగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నిర్మల, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు రమేష్, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి వద్ద ప్రొటెక్షన్ స్తంభాన్ని ఢీకొన్న కంటైనర్

గుత్తి, జూలై 17 ప్రభాతవార్త

కంటైనర్ ప్రొటెక్షన్ స్థంబాన్ని ఢీకొన్న దృశ్యం

పట్టణంలోని మండల పరి షత్ కార్యాల యం వద్ద రైల్వే ఎల్‌సి 4 బ్రిడ్జి వద్ద ప్రొటెక్షన్ స్తంభాన్ని కంటైనర్ వాహ నం ఢీకొంది. కంటైనర్ వాహ నం వెనకనే వస్తున్న టిప్పర్ వాహనం ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొంది. దీంతో టిప్పర్ వాహనం ముందు భాగం భారీగా దెబ్బతినింది. విషయం తెలుసుకున్న రైల్వే ఆర్‌పిఎఫ్ ఎస్ఐ షేక్‌బాషా తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కంటైనర్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

బాధితులకు తక్షణం పరిహారం చెల్లించండి -ఆర్డీవో

డి.హీరెహాల్,జూలై 17 ప్రభాతవార్త

జాతీయ రహదారి బాధితులకు తక్షణం పరిహారం చెల్లించాలని కళ్యాణదుర్గం డివిజనల్ రెవెన్యూ అధికారి ఆదేశాలు జారీ చేశారు. గురువారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలో 150 ఎ జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాలకు అంచనాల మేరకు పరిహారం మంజూరుచేసి దుకాణాల బాధితులకు చెల్లించాలని తహసిల్దార్ సాకే శ్రీనివాసులు కు ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణదుర్గం డివిజనల్ రెవెన్యూ అధికారి మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని 150ఎ జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న వివిధ రకాల దుకాణాల యజమానులకు జాతీయ రహదారి అధికారులతో కలిసి రెవెన్యూ సిబ్బంది సిద్ధం చేసిన పరిహారం సొమ్మును వెంటనే అందించాలని ఆర్డీవో సూచించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి తహసిల్దార్ చూపించిన రికార్డులను పరిశీలించి అర్హులకు నాయ్యం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, సర్వేయర్ రవితేజ, విలేజ్ సర్వేయర్ గుర్రబాడు వశీకర్, తెదేపాశ్రేణులు, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

150ఎ జాతీయ రహదారిపై దుకాణాలను పరిశీలిస్తున్న ఆర్డీవో వసంతబాబు

బిగ్ టీవీ రిపోర్టర్ ఇషాక్‌ను పరమార్శించిన ఎమ్మెల్యే అమిలినేని

వైద్యానికి మొత్తం ఖర్చు నేనే బరిస్తా.. ఎమ్మెల్యే భరోసా

ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం జూలై 17 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం బిగ్ టీవీ రిపోర్టర్ ఇషాక్ అధిక రక్తపోటు కారణంగా అనారోగ్యానికి గురికావడంతో అనంతపురంలోని తిరుమల హాస్పిటల్ లో చికిత్స కోసం అడ్మిట్ చేశారు. ఈ విషయం తెలుసుకుని గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆసుపత్రికి వెళ్లి ఇషాక్ ను పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం అయ్యే మొత్తం ఖర్చు తానే బరిస్తానని హామీ ఇచ్చి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

సిరినాడు సమావేశానికి బ్రాహ్మణ సంఘ సభ్యులు హాజరవ్వండి- కరణం రవిశంకర్

కరణం రవిశంకర్

గుడిబండ జులై 17 ప్రభాతవార్త

హేమావతి గ్రామంలో ఈ నెల 20వ తేదీన జరిగే సిరినాడు బ్రాహ్మణ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ సిరినాడు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కరణం రవిశంకర్ సిరినాడు బ్రాహ్మణులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హేమావతి లో జరిగే సమావేశానికి కేంద్రం సిరినాడు బ్రాహ్మణ సంఘం సభ్యులు భాస్కర్, సుదర్శన్ తదితరులు హాజరవుతారని కావున మడకశిర నియోజకవర్గంలోని సిరినాడు బ్రాహ్మణులు, సంఘం సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గాయపడిన వృద్ధురాలు మృతి

గుత్తి, జూలై 17 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి (65) అనే వృద్ధురాలు గురువారం మృతి చెందింది. బుధవారం ఆమె రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. స్థానికంగా చికిత్స అనంతరం ఆమెను జిల్లా కేంద్రం తరలించగా అక్కడ ఆమె మృతి చెందింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భోజన హోటల్‌లో వంట గ్యాస్ సిలెండర్ చోరి

-వారం రోజుల్లోనే 3 సిలెండర్ల అపహరణ

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

పట్టణంలోని పంచాయతీ వ్యాపార సముదాయాల పక్కన ప్రధాన రహదారికి ఆనుకొనివున్న లక్ష్మీనరసింహ భోజన హోటల్‌లో వంట గ్యాస్ సిలెండర్ చోరీకు గురైంది. గురువారం తెల్లవారుజామున హోటల్ షట్టర్లు మెండి లోపలికి ప్రవేశించిన దొంగలు వంట గ్యాస్ సిలెండర్‌ను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ విషయమై హోటల్ యజమాని నరసింగరావు పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హోటల్‌ను పరిశీలించారు. వారం రోజుల్లో హోటల్‌లోని 3 వంట గ్యాస్ సిలెండర్లు చోరీకు గురయ్యాయని హోటల్ యజమాని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేరొ ్కన్నారు.

వివాహిత ఉరి వేసుకుని మృతి

గుమ్మఘట్ట జూలై 17 ప్రభాతవార్త

మృతి చెందిన వివాహిత పార్వతి

ఓ వివాహిత గాలి చేష్టలుతో ఉరి వేసుకుని మృతి చెందింది వివరాలు... పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన పార్వతి (29) కి (సంవత్సరంలోపు కుమారుడు కూడా ఉన్నాడు) గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పార్వతి కి గాలి చేష్టలు వంటివి రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గుమ్మఘట్ట పోలీసులు తెలిపారు.

ఎంసి పల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు

రామగిరి, జులై 17 ప్రభాతవార్త

శాసనసభ్యురాలు పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణ చౌదరి ఆదేశాల మేరకు..ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం ఎంసి పల్లి పంచాయితీ గరి మేకల పల్లి గ్రామం 216-217భూత్‌లలో ఇంటింకి తిరిగి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలు, గ్రామాలలో జరిగిన అభివృద్ధి గురించి వివరించి అలాగే వారికి అందిన పథకములు తర్వాత నాలుగు సంవత్సరములలో ఇంకా ఏయే పథకాలు అందుతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో 216వ, 217వ బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు మంగాపురం బ్యాంకు ఆదినారాయణ ఆనంద్, గురుప్రసాద్ మారుతి, పంచాయితీ మాజీ సర్పంచ్ బిళ్ళే ముత్యాలన్న, డీలర్ ఆదిశేష్, కంసాలి నగేష్, యూనిట్ ఇంచార్జ్ రాధాకృష్ణ, గోవిందరెడ్డి, మీసాల సుబ్బరాయుడు మారెన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రజా వేదికలో మెగా జాబ్‌మేళా

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎమ్మెల్యే సురేంద్రబాబు సంయుక్త ఆధ్వర్యంలో

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, జూలై 17 ప్రభాతవార్త :

ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అనిలినేని సురేంద్ర బాబు సంయుక్త ఆధ్వర్యంలో రెండోసారి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీ ప్రజావేదికవద్ద నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. పదవ తరగతినుండి ఉన్నతవిద్యావంతులైన అందరూ నిరుద్యోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలువురు ఆశావాహులు ప్రజావేదికలు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలన్న స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు మరోసారి జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

చాపిరి సింగిల్ విండో అధ్యక్షులుగా మల్లిపల్లి నారాయణ

డైరెక్టర్లుగా శ్రీరాములు, నాగన్న ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం

సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైన మల్లేపల్లి నారాయణ

కళ్యాణదుర్గం, జూలై 17 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం మండలం చాపిరి సింగిల్ విండో అధ్యక్షులుగా మల్లిపల్లి నారాయణ, డైరెక్టర్లు చాపిరి శ్రీరాములు, కొత్తూరు నాగన్నలు నామినేటెడ్ పద్ధతిన నియమించబడ్డారు. ఈ సందర్భంగా స్థానిక సింగల్ విండో కార్యాలయంలో సబ్ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ నాగభూషణ రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ కోసం ప్రజల కోసం తాము చేసిన సేవలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తమకు అవకాశం కల్పించడం అదృష్టమని తెలిపారు. కలిసి తమకు ఇంతటి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సురేంద్రబాబును ఆయన స్వగృహంలో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కొండాపురం సర్పంచ్ లాల్ కృష్ణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, సీనియర్ నాయకుడు రామ్మోహన్, మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో జరిగే రాష్ట్రనదస్సును జయప్రదం చేయండి

ధర్మవరం, జూలై 17(ప్రభాతవార్త)

కరపత్రాలను విడుదల చేస్తున్న రైతుసంఘం నాయకులు

సోలార్ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయ భూములను ప్రైవేటు కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు ఇస్తున్న ప్రభుత్వ విదానాన్ని వ్యతిరేకిస్తూ నంద్యాలలో ఈనెల 27న జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రదానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన, జిల్లా ఉ పాధ్యక్షులు మారుతిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక రైతుసంఘం కార్యాలయం వద్ద గురువారం రాష్ట్రసదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్నవ్యతిరేక విధానాలకు, అదేవిధంగా రైతుల పేద దళిత గిరిజన చిన్న సన్నకారు రైతుల భూములను పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ గతంలో తీసుకున్న ప్రభుత్వం పరిశ్రమల పేరుతో తీసుకున్న భూములలో ఇంతవరకు ఏ పరిశ్రమలు ఏర్పాటుచేయలేదని మండిపడ్డారు.ప్రభుత్వం తీసుకున్న భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో రైతులకు సంబంధించిన భూసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సదస్సులో ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జేవీరమణ, ఎస్ చాంద్ బాషా, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధానకార్యదర్శి నామాల నాగార్జున, రైతు నాగరాజు పాల్గొన్నారు.

గోరంట్లలో అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం

ప్రజల సౌకర్యం కోసం కఠిన నిర్ణయాలు తప్పవు..

టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి

సిఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు

యంత్రాలతో నిర్మాణాలు తొలగింపు

గోరంట్లలో60 అడుగుల రోడ్డుకు నాంది.

గోరంట్ల జులై 17 ప్రభాతవార్త

అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న దృశ్యం.

తొలగింపు పనులను పర్య వేక్షిస్తున్న టిడిపి నాయకులు

రహదారులను ఆక్రమించుకుంటూ అక్రమ నిర్మాణాలను చేపట్టిన వ్యక్తులపై గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయం అధికారులు అధికార పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతూ హైడ్రా తరహా కూల్చి వేతలకు నాంది పలికారు. ఇలాంటి సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం గోరంట్ల పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. గోరంట్ల మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ కోసం మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఈవో సుబ్బరాయుడు, సంజయ్ నాయక్ లు గోరంట్ల పట్టణ బస్టాండ్ వద్ద నుంచి కూరగాయల మార్కెట్ కి వెళ్లే బైపాస్ రోడ్డు విస్తరణ కోసం ఇదివరకే అక్రమ భవన నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. అయితే అక్రమ కట్టడాలను గతం లో ఏ ఒక్కరు తొలగించకపోవడంతో గురువారం పంచాయతీ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, నిడిమామిడిప్ప, నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి తదితర పార్టీ నాయకులు స్థానిక సీఐ బోయ శేఖర్ వారి సిబ్బంది సహకారంతో జెసిపి యంత్రాలతో అక్రమ నిర్మాణాలను నేల మట్టం చేశారు. రోడ్ల విస్తరణ కోసం అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు చూపించిన చొరవకు పట్టణ ప్రజలు అభినందించారు.ఈ నేపథ్యంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తదితరులు మాట్లాడుతూ రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతోందని ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేకల జయరాం, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, ఉమర్ ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, షామీర్ భాష, రవి నాయక్, మహేంద్ర, మామిడికాయల హరి, కక్కల రఘునాథ్ రెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మీ నాగరాజు, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, గాజులు వాండ్లపల్లి వేణుగోపాల్, వాల్మీకి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు నిర్వహిస్తున్న సిఐ శేఖర్.

అప్ గ్రేడ్ హైస్కూల్లో పాత స్టాఫ్‌కు ఎంఈఓనే జీతాలు చెల్లించాలి

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ని అన్ని జిల్లాల్లో జిల్లాలో కొన్ని స్కూల్లో హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిన విషయం తెలిసిందే నని ఏపిటిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి మహమ్మద్ రఫీక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్తగా గ్రేట్ టు హెడ్మాస్టర్లు అంటే డిడిఓలు వచ్చారని వారికి సిడిఓలు కూడా వచ్చాయని కాని పొజిషన్ ఐడి లేని కారణంగా అప్లోడ్ హైస్కూల్లో కొత్తగా వచ్చిన హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. కొత్తగా బదిలీలలో వచ్చిన ఉపాధ్యాయులు గత రెండు నెలల నుంచి వీరు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అయితే ఇంతవరకు ఆ స్కూల్లో ముందు నుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంఈఓనే జీతాలు ఇచ్చారని, అయితే అప్‌గ్రేడ్ కారణంతో ఈ నెల జీతాలు ఎంఈఓ చేయకుండా నిలిపి వేస్తున్నారని మాకు సమాచారం అందిందన్నారు. కావున ఎంఈఓనే జీతాలు చెల్లించే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు. తొందరగా పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి ఉపాధ్యాయులకు ఊరట కలిగించాలని, రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 శాఖ తరఫున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలను కోరుతున్నామని అందులో పేర్కొన్నారు.

ఉదయగిరి మహమ్మద్ రఫీక్

కుల దురంకారముతోనే కారంచేడు దారుణ హత్యలు
- కారంచేడు నెత్తుటి గాయానికి నలభై ఏళ్ళు : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

కుల దురంకారముతోనే కారంచేడు దళితులను ఊచకోత కోశారని మానని గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలే మం టూ ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి పేర్కొన్నారు. గురువారం అనంత పురం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కారం చెడు మృత వీరులకు ఘనంగా జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. 1985 జూలై 17న ప్రకాశం జిల్లా చీరాల సమీపంలోని కారంచేడు గ్రామంలో అగ్ర కులస్తులు 7మంది మాదిగ లను ఊచకోత కోసి నిర్దాక్షిణ్యంగా చంపివేశారన్నారు. దారుణ హత్యలను దేశవ్యాప్తంగా ఆందోళన, నిరసన జ్వాలలతో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారన్నారు.

దళితులకు చెందిన మంచినీళ్ళ బావి దగ్గర అగ్రకులస్తుడు బర్రెను కడిగి నీళ్లను అపరిశుభ్రం చేస్తున్నారని దళిత మహిళ అడిగినందుకు ఓర్చుకోలేని అగ్ర కులస్తులు గుమ్మడిగా మాదిగ వాడపై కత్తు లు, బరిసెలు, కొడవళ్ళు, గొడ్డ లతో దాడి చేసి బీభత్సం సృ ష్టించి నరమేధం సృష్టి ంచార న్నారు. నరమేధానికి నలభై ఏ ళ్ళు నిండాయని నెత్తుటి గా య ం ఎప్పటికీ మాయనదని దళి త మృత వీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వేచ్ఛ, సమా నత్వ హక్కులను కాపాడుకోవ డానికి ముందుకు పోతామన్నారు. కార్యక్ర మంలో జేఏసీ నాయకులు రామకృష్ణ. గణేష్. చంటి, తిరుపాలు, ఎర్రి స్వామి, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హరి తదితరలు

అభివృద్ధికి పాటుపడుతూ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలి
- తహశీల్దార్‌ను కలిసిన లయన్స్‌క్లబ్ డాక్టర్ తిరుపతినాయుడు బృందం

పామిడి, జులై 17 ప్రభాతవార్త

తహశీల్దార్ షర్మిల ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు ఆకాంక్షించారు. ఇటీవల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన షర్మిలను గురువారం లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు బృందం కలిసి ఆమె తో పాటు డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సురేఖను ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రఘువీర్‌రావు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో కార్యాలయాని కి వస్తుంటారని అందువల్ల వారి సమస్యలపై తక్షణం స్పంది స్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. లయన్స్‌క్లబ్ ద్వార అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూనే ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తూ నిరుపేద లకు వైద్యసేవలను అందిస్తున్నామని వివరించారు. తహశీల్దార్ షర్మిల మాట్లాడుతూ సేవాదృక్పదంతో లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, పామిడి ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, జయరాం, సుహాన్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ షర్మిలను కలిసిన లయన్స్‌క్లబ్ డాక్టర్ తిరుపతినాయుడు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ హబ్స్, స్పోక్ పాఠశాలల అటల్ ఇన్‌చార్జ్ టీచర్స్, జిల్లా సైన్స్ అధికారుల నాలుగు రోజుల వర్క్ షాప్

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

ఈ నెల 15 నుండి విజయవాడ స్టెల్లా కాలేజ్‌లో జరుగుతున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ హబ్స్, స్పోక్ పాఠశాలల అటల్ ఇన్‌చార్జ్ టీచర్స్, జిల్లా సైన్స్ అధికారుల నాలుగు రోజుల వర్క్ షాప్‌లో జిల్లాకు చెందిన సైన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా వారు సోలార్ ప్యానెల్ మోటార్ కారును తయారు చేసి అందరి మన్నన లను పొందారు. వీరు జిల్లా అటల్ టికెరింగ్ పాఠశాలలకు జిల్లా రిసోర్స్ పర్సన్‌గా కూడా వ్యవహరిస్తూ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లోని ఉపాధ్యాయులకు ల్యాబ్ నిర్వహణపై శిక్షణ నిస్తారు. వర్క్ షాప్‌లో ఉపాధ్యాయులు వై.అరుణ్ (పామిడి) ఎపిఎంఎస్ ప్రిన్సిపాల్, కవిత ఎపిఎస్‌డ బ్ల్యూఆర్ఎస్ ఉరవకొండ, నాగలలిత ఎపిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (కురుగుంట), నిరంజన్ ఎపిఎంఎస్ (గార్లదిన్నె), జిల్లా సైన్స్ అధికారి బాల మురళీ కృష్ణ పాల్గొన్నారు. అటల్ టికెరింగ్ ల్యాబ్స్‌ను పూర్తి స్థాయి విని యోగం కోసం విజయవాడలో జరిగిన వర్క్‌షాప్‌లో ప్రణాళిక సిద్ధం చేశారని ఆయన తెలిపారు.

.తయారు చేసిన సోలార్ ప్యానెల్ మోటారుకారును చూపుతున్న జిల్లా సైన్స్ అధికారులు

పునరుద్ధరణ విషయంలో అభ్యంతరాలను తెలియజేయండి
కాశీవిశ్వేశ్వరాలయం ఈవో నాగేంద్రుడు

అనంతపురం వైద్యం జులై 17ప్రభాతవార్త

వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కల్గిన మొదటిరోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వరాలయం పునరుద్ధరణ విషయంలో ఎవరికైనా అభ్యంతరాలుంటే తెలియజే యాలని ఈవో నాగేంద్రుడు అన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆయన గురువారం ఆలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆల యం పాతబడినందున పునరుద్ధరించడానికి భక్త మండలి సభ్యులు, దేవాదా యశాఖ సిబ్బంది తీర్మానించారని అయితే ఎవరి కైనా అభ్యంతరాలు లేదా సలహాలు సూచనలి వ్వాలనకుంటే 15 రోజుల లోపు ఆలయంలో తెలియజేయాలని కోరారు. ఇప్పటికే రూ.4 కోట్ల 50 లక్షలకు ఎస్టిమేషన్ ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. అనాదిగా వస్తున్న సంప్రదాయాలకు అనుగుణంగానే శాస్త్ర సమ్మతంగా పునరుద్ధరణ కార్యక్రమాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివాల యం కార్యనిర్వహణ అధికారి

నేడు శకుని నాటక ప్రదర్శన

అనంతపురం వైద్యం జులై 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా తరఫున నంది నాటకోత్సవాలలో పాల్గొనబో తున్న ఖిశకునిఖి పౌరాణిక నాటకం ప్రదర్శన స్థానిక లలితకళాపరిషత్తులో నేడు ఉంటుందని ఎల్కేపీ కార్యదర్శి పద్మజ ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తమ సాంకేతిక నైపుణ్యంతో, సీని యర్ నటీనటుల ప్రతిభతో శుక్రవారం సాయం త్రం 5.30 గంటల నుంచి సాగే నాటక ప్రదర్శనను అందరూ తిలకించాలని కోరారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను పెంచండి
- ఎంఈఓలు, కో ఆర్డినేటర్లకు ఏసి గోవింద నాయక్ ఆదేశం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏసి, ఎంఈఓలు

ఏసిను సన్మానిస్తున్న కో-ఆర్డినేటర్లు

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో జిల్లాలోని ఎంఈవో 1, 2లు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లతో ఏసి గోవింద నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025-26 విద్యా సంవత్సరంలో ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 30వ తేదీ వరకు అడ్మిషన్లకు గడువు ఉందన్నారు. కావున అడ్మిషన్లు పెంచడానికి ఎంఈఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దాదాపు 3వేలు అడ్మిషన్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కో ఆర్డినేటర్లు కూడా ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల పైన విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. తాను అనంతపురం జిల్లాలో దాదాపు 12 సంవత్సరాలు పని చేశానని, తనకు ఇప్పటి వరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన ఏసి వెంకటేశ్వర్లుకు కూడా బాగా సహకరించాలని కోరారు. అలాగే అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్లు, బుక్ లెట్లు, కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏసి గోవింద నాయక్‌ను ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్లు ఘనంగా సన్మానించారు.

రాష్ట్రంలో సీఎం ఎవరో స్పష్టం చేయాలి
మాజీ మంత్రి బి. శ్రీరాములు ఆరోప ణఫోటో రైట్ అప్: పత్రికా గోష్టి లో మాట్లాడుతున్న బి.శ్రీరాములు

మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, జూలై 17(ప్రభాతవార్త):కాంగ్రెస్ ప్రభుత్వ స్థితిగతులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన మాజీ మంత్రి బి. శ్రీరాములు, "రాములు లేకుండా బిజెపి రాజకీయాలు సాధ్యం కాదు" అని అన్నారు. గురువారం బళ్లారి నగరంలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ హైకమాండ్, సిద్ధరామయ్య నాయకత్వంపై విమర్శలు గుప్పించారు.రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న గందరగోళం గురించి చర్చిస్తూ, ఇటీవలి పరిణామాలను పరిశీలిస్తే, ఈ రాష్ట్రానికి నిజమైన ముఖ్యమంత్రి ఎవరో స్పష్టంగా తెలియడం లేదని శ్రీరాములు అన్నారు. సిద్ధరామయ్య అయితే, ఆయనే సరిగ్గా చెప్పనివ్వండి, లేకుంటే, రాష్ట్రాన్ని నిజంగా నడుపుతున్నది సుర్జేవాలా అని తెలియజేయండి అని ఆయన వ్యంగ్యంగా అన్నారు.ఈ ప్రభుత్వం కోమాలో ఉంది, సీఎం సిద్ధరామయ్య ఐసీయూలో ఉన్నారు. ఢిల్లీ నుంచి సుర్జేవాలా వచ్చి ఎమ్మెల్యేలను పిలిచి సమావేశం నిర్వహించడం సీఎం మార్పుకు పునాది వేసినట్లే. సామాన్యుల సమస్యలపై ప్రభుత్వం ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.మైసూర్‌లో సిద్ధరామయ్య బల ప్రదర్శన ఉద్దేశ్యాన్ని ప్రశ్నిస్తూ, హైకమాండ్ తనను పిలిచినప్పటికీ, సిద్ధరామయ్య తన నాయకత్వ శక్తిని ప్రదర్శించడానికి గతంలో ఒక సమావేశం నిర్వహించారని అన్నారు.బళ్లారిలో చట్టవిరుద్ధ కార్యకలాపాల ఆరోపణలుబళ్లారిలో గంజాయి, డ్రగ్స్, మట్కా, ఇస్పీట్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు విపరీతంగా జరుగుతున్నాయి. కళాశాలల చుట్టూ డ్రగ్స్ అమ్ముడవుతున్నాయి. పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మంత్రి ప్రియాంక్ ఖర్గే శిష్యుడు లింగరాజ్ డ్రగ్ కేసులో చిక్కుకున్నారని కూడా ఆయన ఆరోపించారు.

ముగిసిన ప్రధానోపాధ్యాయులు నాయకత్వ శిక్షణా కార్యక్రమం

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పర్యవేక్షకులు

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

ఈ నెల 14 తేదీ నుంచీ బుక్కరాయసముద్రంలోని విజయభారతి కాలేజ్‌లో జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయుల శిక్షణా కార్యక్రమం నేటి (గురువారం)తో ముగిసిం దని కోర్సు డైరెక్టర్‌లు, పర్యవేక్షకులు ఎంఈఓ2లు గురుప్ర సాద్, లింగానాయక్, ఇంచార్జి ఎఎంఓ వేణుగోపాల్‌లు పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగ ప్రధానోపాధ్యాయులు స్వీయ అవగాహన, సహకారం, వనరుల అత్యుత్తమ వినియోగం టీచ్ టూల్ పై అవగాహన తమ పాఠశాలలో అనుసరించాల్సిన విధి విధానాలు, సంస్థలను నడిపేందుకు నాయకత్వ లక్షణాలు, విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే 235 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎటువంటి లోటు పాట్లు లేకుండా శిక్షణ ముగిసిందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచారు.

పకడ్బందీగా ఆధార్ నమోదు - డిఆర్ఒ మలోల

అనంతపురం కలెక్టరేట్, జులై 17 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆధార్ నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ మలోల హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆధార్ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో మీ సేవ, నెట్ కేంద్రాలను తప్పని సరిగా తనిఖీ చేయాలని అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాండే టరీ బయోమెట్రిక్ 8,2002 దాకా ఐదు సంవత్సరాల వయసు నుండి 17 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని పేర్కొన్నారు. ఆధార్ నమోదుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో మన జిల్లా 2వ స్థానంలో వుందని, 5.56 శాతం మాత్రమే పెండింగ్ వున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఆధార్ నమోదు 100 శాతం పూర్తి కావాలని ఈ ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 229 ఆధార్ కేంద్రాలు వున్నట్లు తెలిపారు. ఇందులో 72 గ్రామ, వార్డు సచివాలయాలు, ఈ సేవ కేంద్రాలు 16, పోస్టాఫీసులు 9, బిఎస్ఎన్ఎల్ ఆఫీసులు 6, బ్యాంకులు 21 దాకా వున్నట్లు తెలిపారు. వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయాల ద్వారా ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేట్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో 5 సంవత్సరాల పిల్లల జనాభా దాదాపు 225335 వుండగా, ఈ ఏడాది జూన్ 30 తేదీ నాటికి 175213 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారు లకు ఆధార్ అనుసంధానంగా వుంటు ందని వెల్లడించారు. ఇందులో ఎలాం టి పొరపాట్లకు తావు లేకుండా అధికా రులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశి ంచారు. విద్య, వైద్య, ఐసిడిఎస్, గ్రామ, వార్డు సచివాలయ అధికా రులు సమన్వయంతో ఆధార్ ప్రక్రియ నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారి నారపరెడ్డి, డిపిఓ ఏఒ నాగరాజు, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్ఒ మలోల

పాల్గొన్న అధికారులు

డాక్టర్ సుమన్ సోమేశ్వర్ గడ్డికి ఐ ఎం ఎ నేషనల్ డాక్టర్ అకాడెమిక్ అవార్డు

బళ్లారి, జులై 17 (ప్రభాతవార్త

వైద్య రంగంలో ప్రత్యేక విజయాలు సాధించిన నగరంలోని సీనియర్ డాక్టర్ డాక్టర్ సుమన్ సోమేశ్వర్ గడ్డికి ప్రతిష్టాత్మక ఐఎం నేషనల్ డాక్టర్ అకాడెమిక్ అవార్డు లభించింది.దీనిని వైద్య రంగంలో గణనీయమైన విజయాలు సాధించిన వైద్యులకు ఇస్తారు.ఈ సందర్భంలో, డాక్టర్ సుమన్ గడ్డిని అబ్దుల్ నబీ సాబ్ అబూబకర్ సిద్ధిఖ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ట్రస్ట్ సత్కరించింది.ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు హుమాయున్ ఖాన్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మహిళలు సైనిక, అంతరిక్షం, సాహిత్యం మరియు కళలతో సహా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. అదేవిధంగా, నగరంలోని దానమ్మ ఆసుపత్రిలో సీనియర్ మహిళా వైద్యురాలు డాక్టర్ సుమన్ గడ్డి కూడా గత కొన్ని దశాబ్దాలుగా తన వైద్య వృత్తిలో నగరంలో గణనీయమైన సేవలను అందిస్తున్నారు. ఆమెకు దేశంలోని ప్రతిష్టాత్మక ఐ ఎం ఎ నేషనల్ డాక్టరేట్ అవార్డు లభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు మహ్మద్ అలీ సత్కరించి మాట్లాడుతూ, డాక్టర్ సోమేశ్వర్ గడ్డి గత చాలా సంవత్సరాలుగా మాకు సుపరిచితులు మరియు మాకు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పు డల్లా, సలహా మరియు చికిత్స కోసం మేము అతనిని సంప్రదిస్తాము మరియు ఆర్థికంగా సహాయం పొందిన మరియు చాలా తక్కువ ఖర్చుతో మరియు ఉచితంగా చికిత్స పొందిన రోగుల ఉదాహరణలు ఉన్నాయి. అటువంటి వైద్యులకు విద్యా పురస్కారం వారి సేవకు తగిన ప్రతిఫలం. డాక్టర్ సుమన్ గడ్డి తన అభినందన ప్రసంగంలో, ఇది నా వైద్య వృత్తిలో నాకు ఆనందం మరియు గర్వకారణమైన రోజు అని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా నగర ప్రజలకు వైద్య సేవలు అందించడం నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేయడానికి కారణమైంది. భవిష్యత్తులో సమాజానికి మరిన్ని విధాలుగా సేవ చేయడానికి ఇది నాకు బాధ్యత, గౌరవం మరియు మరింత బాధ్యతను ఇచ్చిందని ఆయన తన భావాన్ని వ్యక్తం చేశారు. మనయ, మెతాబ్ అలీ, సర్ఫరాజ్, జహీరుద్దీన్, అల్తాఫ్, హుస్సేన్ భాషా స్టార్ రఫీక్, సేతు వాలి, గఫర్, గౌస్, హనీఫ్, జైనుల్, టిప్పు, అబ్దుల్ షేక్ మరియు అనేక మంది నాయకులు ఈ సందర్భంగా హాజరయ్యారు.

డా.సోమేశ్వర గడ్డిని సన్మానిస్తున్న ప్రముఖులు

ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంత నగరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన విద్యార్థులు తలరాతలు మారలేదన్నారు. రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్‌మెంట్ బకాయిలు 6030 కోట్ల రూపాయలు రావాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు అతీతంగా ఎటువంటి విమర్శలు లేకుండా ఆనాడు మంత్రి నారా లోకేష్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్య తమ పిల్లల సమస్యగా పరిగణించి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, పా ర్థసారథి, మురళి, లిఖిత్, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా కాబినెట్ ఇంస్టాలేషన్

కాబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

స్థానిక జీసస్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో కాబినెట్ ఇంస్టాలేషన్ కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెడ్ బాయ్‌గా హందాన్, హెడ్ గర్ల్‌గా శాన్వి, డిప్యూటీ హెడ్ బాయ్‌గా క్రాంతికుమార్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా సుహానా ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఎ.జీ.యం వి.రామకృష్ణ పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల పిల్లలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజేశ్వరి, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి కాలేజీ హై స్కూల్ ఫర్ గర్ల్సలో న్యాయ విజ్ఞాన సదస్సు

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యులు

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు ఆదేశాలతో బుధవారం తేదిన కోర్ట్ రోడ్డులోని శ్రీసత్యసాయి కాలేజీ హై స్కూల్ ఫర్ గర్ల్సలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, అనంతపురం కార్యదర్శి వి.రాజశేఖర్ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ గురుంచి వివరించారు. అధ్యపపకులకు, విద్యార్థులకు మంచి స్పర్శ, చెడు స్పర్శల గురుంచి లఘు చిత్రాలను చూపించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేంద్ర మేమో 57 అమలు చేస్తూ డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పించను వర్తింప చేయాలి

అనంతపురం న్యూటౌన్, జులై 17 ప్రభాతవార్త

సిపిఎస్ అమలు తేదీ కంటే ముందు వెలబడిన నోటిఫికేషన్ల ద్వారా రిక్రూట్ అయి ప్రభుత్వ పరిపాలనా కారణాలతో నియామకాలు ఆలస్యంగా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్రమేమో 57 అమలు ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 16 రాష్ట్రాలలో పాత ఫించను పునరుద్ధరింప చేసి నట్లు డిఎస్సీ 2003 ఫోరం కన్వీనర్లు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లా డుతూ.. మన రాష్ట్రం కేవలం ఐఎఎస్‌లకు మాత్రమే అమలుచేసి, మిగిలిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయమని ప్రభుత్వమును కోరు తున్న ప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో నేడు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు...నియోజకవర్గంలో రెడ్ బుక్ రాజ్యాంగం..? వైసీపీ మండల కన్వీనర్లు

సమావేశంలో మాట్లడుతున్న వైసీపీ మండల కన్వీనర్లు

బుక్కరాయసముద్రం జూలై 17 ప్రభాతవార్త

యావత్తు భారతదేశమంతా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ప్రకారం నడుస్తా ఉంటే.. శింగనమల నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు నియోజకవర్గంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందంటూ నియోజకవర్గంలోని 6 మండలాల వైసీపీ మండల కన్వీనర్లు మ

04ATP17_04ATP17.qxd 17-07-2025 PM 11:08 Page 1

ఏడాదిలో మేము చేసిన అభివృద్ధి గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది

- సంక్షేమ పథకాలు అందాయన్న ఆనందం ప్రతి గడపలోనూ కనిపిస్తోంది - సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - నసనకోట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపినేతలు

రామగిరి, జులై 17 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలు కరిస్తూ తమ అభిమానాన్ని చూపారు. సంక్షేమ పథకాల విషయంలో అంతటా సంతృప్తి కనిపించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. బీసీ కాలనీలో 20లక్షలతో 4సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యాలు వంటి వాటి గురించి ప్రస్తావించారు. ఇటీవల నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలపై గ్రామ స్థులు సంతోషంగా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో 1కోటి నిధులతో సిసి రోడ్లు, మెట్లు, రైలింగ్, గ్రానైట్ వేసిన విషయాన్ని స్థానికంగా గ్రామ పెద్దలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేవలం గంగంపల్లిని మాత్రమే కాకుండా నసనకోట పంచాయతీని నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో 15ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి మొక్కను సంక్షరించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు, మహిళలకు వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున రుణాలు, ప్రోత్సాహాకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, జూలై 17, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం పట్టణంలోని ఎంపీ కార్యాలయం లో గురువారం జరిగిన కార్యక్రమంలో అనంతపురం నందు అనంతపురం ఎంపీ శ్రీ అంబిక లక్ష్మీనారా యణ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలు (రూపాయలు 10, 06,316) పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో చెక్కుల అందుకున్న టు వంటి లబ్ధిదారులు సకల వనజ , జోగి జయమ్మ , ఎన్ మహమ్మద్ గౌస్ , తలారి మణికంఠ, బేధడాలా నారాయణ రెడ్డి (తీ. శ్రీరామ్ రెడ్డి), ఎక్కలూరి మమత మొదలైన వారు ఉన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసినటువంటి ఆర్థిక సహాయం, మేము, మా కుటుంబం జీవించినటువంటి కాలం వరకు మరిచిపోలేమని లబ్ధిదారులు ఎంపీ అంబికా లక్ష్మినారాయణకు తెలియజేశారు. ప్రజలకు ఆరోగ్యపరంగా ఆర్థిక సహాయం చేసి మాకు, మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వానికి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు..

బాబు సీఎం గా ఉంటేనే ఏపీ అభివృద్ధి, స్వర్ణాంధ్ర సాధ్యం

గత వైసిపి పాలకులు రాజధాని ,పోలవరం నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారు సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ఓబులదేవరచెరువు , జూలై 17, ప్రభాతవార్త :

గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలోనీ వణుకువారిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్టపల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ....అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమార్థవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు.

జిల్లాలో రూ.4.6 కోట్లు విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేత..!

- ఉరవకొండలో మీడియాతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీఏ సాలురెడ్డి

- నిబంధనలు, చట్టాన్ని అతీక్రమించే దుకాణాల లైసెన్సుల రద్దుకు సిఫార్సులు

ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో గత 3 రోజులుగా ఎరవులు, పురుగుల మందుల విక్రయాల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి అమ్మకాల రిజిస్టర్‌కు, భౌతిక నిల్వలకు తేడాలను గుర్తించి ఇప్పటివరకు 4.6 కోట్ల రూపాయలు విలువైన ఎరువుల విక్రయాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీఏ సాలురెడ్డి తెలిపారు. ఉరవకొండ పట్టణంలో ఎరువుల దుకాణాల తనిఖీలకు వచ్చిన సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడారు. ఏడీఏ సాలురెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ పంటకాలం ప్రారంభం కాబట్టి రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు అందాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు వ్యవసాయశాఖ కమీషనర్ ఢిల్లీరావు, డీజీపీ ఉమేష్‌గుప్త ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఒక బృందం చొప్పు న విజిలెన్స్ బృందాలు ఏర్పాటయ్యాయన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో గత మూడు రోజులుగా అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. తని ఖీలో భాగంగా రాయదుర్గంలో ఒక దుకాణంలో స్టాక్ రిజిస్టర్‌కు, భౌతిక నిల్వలకు తేడాలను గుర్తించి 6ఎ కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా 10 లక్షల రూపాయలు స్టాక్ అమ్మకాలు నిలిపివేసి సీజ్ చేస్తే జేసీ కోర్టుకు, 10 లక్షలకు పైబడి స్టాక్ ఉంటే 6ఎ కేసే నమోదు చేసి కలెక్టర్ కోర్టుకు పంపడం జరుగుతుందన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు జరు గుతున్నట్లు నిర్ధారణ అయినపుడు మాత్రమే దుకాణం లైసెన్సు రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న తప్పులు ఉంటే వాటిని సరిచేసుకోవడానికి స్టాప్ సేల్స్ ఉత్తర్వులు ఇచ్చి నిబంధనల మేరకు 21 రోజులు గడువు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులు, పురుగుల మందులు విక్రయాలు జరుగుతున్నాయా అన్న విషయాలతోపాటు, ట్రాన్స్ ఫోర్ట్ రిజిస్టర్లు, ఇన్వాయి స్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతోం దన్నారు. ఎక్కడా నకిలీ ఎరువులు, పురుగుల మందుల అమ్మకాలు జరుగకు ండా నిఘా ఉంటుందని ఏడీఏ సాలురెడ్డి వివరించారు.

ఉరవకొండలో రూ.77,500 విలువచేసే ఎరువుల విక్రయాలు నిలిపివేత : ఉరవకొండ పట్టణంలోని పలు ఎరువులు, పురుగుల మందుల విక్రయ దుకాణాలపై గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. విజినెల్స్ అండ్ ఎన్‌ఫోర్ స్‌మెంట్ ఏడీఏ సాలురెడ్డి, ఎస్ఐ నరేంద్ర భూపతి, డీఏవో కార్యా లయ టెక్నికల్ ఏవో రాకేష్‌నాయక్‌తో కూడిన బృందం స్థానిక సంకల్ప్, అయ్యన్ హనుమాన్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఆయా దుకా ణాల్లోని ఎరువులు, పురుగుల మందుల నిల్వలు, వాటికి సంబంధించి స్టాక్, సేల్స్ రిజిస్టర్లను తనిఖీ చేసి కాలం చెల్లిన మందులు ఏవైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సం కల్ప్ దుకాణంలోని 77,500 రూపాయలు విలువచేసే 28:28:0 ఎరువుల ను బుక్ బ్యాలెన్స్, గ్రౌండ్ బ్యాలెన్స్‌కు మధ్య తేడాలను గుర్తించి వాటి అమ్మకాలను నిలిపివేస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు, ఏఈవో భరత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్ర తోనే నా సస్పెన్షన్ - వేరే పార్టీలో చేరబోనన్న నవీన్

మీడియాతో నవీన్

హిందూపురం జులై 17 ప్రభాతవార్త

స్థానికంగా కొందరు కుట్ర పన్నగా దానికి పార్టీ పెద్దలు సహకరించడంతోనే పార్టీ నుంచి తన సస్పెన్షన్ జరిగిందని ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్ ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు ఉల్లంగించారన్న ఫిర్యాదులపై నవీన్ ను బుధవారం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన కార్యాలయంలో ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గత ఎన్నికల ముందే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయించాలని రెండుమార్లు ప్రయత్నించి విఫలమయ్యారు అన్నారు. పార్టీ సరైన నిర్ణయాలు తీసుకోకుండా హిందూపురం పార్టీ ఇన్చార్జిలను రెండు మార్లు మార్చి బయట వాళ్ళని తెచ్చి ఇక్కడ పెట్టారని విమర్శించారు. అందువల్లే సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపై తనకంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారని వివరించారు. వారు ఇన్చార్జిగా వచ్చిన తర్వాత మొద టి రోజు నుంచే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయించాలని ప్రయత్నిస్తూనే ఉన్నారని, ఎందుకంటే 2029 ఎన్నికల్లో తనకే టికెట్ వస్తుందని అందుకే రాజకీయ కుట్రతో సస్పెండ్ చేయించారని పరోక్షంగా దీపికా వేణురెడ్డి ని ఉద్దేశించి ఆరోపణలు చేశారు. 2019, 2024 ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే టికెట్‌ను జగన్మోహన్ రెడ్డి ఇవ్వకపోయినా అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశానని అన్నారు. వైసీపీ నుంచి సస్పెండ్ అయినా తాను విధేయుడు గానే ఉంటా నని వేరే పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేస్తానని మరో మారు ఉద్ఘాటించారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. తన సస్పెన్షన్‌తో కొందరు చం కలు గుద్దుకుంటూ సంబరాలు చేసుకుంటూ ఉంటారని అవి తాత్కాలికమేనని అన్నారు. దివంగత తన తండ్రి సాయి ప్రసాద్ మెమోరి యల్ ట్రస్ట్ పేరుతో సేవా కార్యక్రమాలు ఇకపై మరింత ఉధృతంగా నిర్వహి స్తానని ప్రకటించారు. సమావేశంలో నరసింహారెడ్డి, బైలాం జనేయులు, రమేష్, శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

- కెజిబివి, డి.వి అండ్ ఆర్ కళాశాల ఆకస్మిక తనిఖీ - అదనంగా స్థలం కావాలని కోరిన కెజిబివి సిబ్బంది - వివాదాస్పద భూమిని పరిశీలించిన సబ్‌కలెక్టర్ ఆనంద్

కళాశాల వద్ద భూమిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఆనంద్

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఆనంద్

మెనూను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఉడికిన అన్నంను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

చిలమత్తూరు, జూలై 17 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కస్తూరిబా విద్యాలయం, డివి అండ్ ఆర్ జూనియర్ కళాశాల సిబ్బందికి పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ సూచించారు. గురువారం చిలమత్తూరు సమీపంలోని బైరేకుంట వద్ద గల కెజిబివి విద్యాలయంతో పాటు పక్కనే వున్న జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలకు సంబంధించి కేటాయించిన భూమి స్థితిగతుల గురించి ఆరా తీశారు.

కళాశాలకు కేటాయించబడిన భూమిలో ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్న ఆరోపణలు వున్న వివాదాస్పద భూమి గురించి మండల సర్వేయర్‌తో మ్యాప్‌తో పాటు రికార్డు గురించి అడిగి తెలుసుకొని భూమిని పరిశీలించారు. అక్కడి నుండి ప్రక్కనే వున్న కస్తూరిబా విద్యాలయంలోకి వెళ్ళి కాసేపు సిబ్బందితో చర్చలు జరిపి, డైనింగ్ హాల్ పరిశీలించి విద్యార్థులకు అక్కడే వండుతున్న ఎసరుతో పాటు సాంబా ర్‌ను స్వయంగా పరిశీలించి వంట సామాగ్రి, మెనూను అడిగి తెలుసు కున్నారు. నేరుగా విద్యార్థులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన భోజనం పెడుతున్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు మీకు అర్థం అవుతు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కెజిబివికి కేటాయించిన భూమి సరిపో లేదని, పిల్లల ఆట స్థలానికి ఇంకా అదనంగా భూమిని కేటాయి ంచాలని కెజిబివి సిబ్బంది సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ పరిశీ లించి నివేదిక పంపాలని మండల తహశీల్దార్ నటరాజ్‌కు సూచించారు. అక్కడే వున్న విలేకర్లలో ప్రభాతవార్త విలేకరి స్పందిస్తూ వివా దాస్పద భూమిగా రిజిస్ట్రేషన్ అయ్యి ఆరోపణలు ఎదుర్కొంటున్న కళాశాల భూమి వ్యవహారంపై 1959లో సబ్ డివిజన్ అయిన భూమిని 1939లో పట్టా ఎలా మంజూరు చేశారని అడుగగా పూర్తిగా రికార్డులు పరిశీలించిన తర్వాత ఆ భూమిపై వివరణ ఇస్తానని, ప్రస్తుతం వివాదాస్పద భూమిపై తహశీ ల్దార్‌కు నివేదిక ఇవ్వాలని ఆదేశించామని, పూర్తి వివరాలతో వెల్లడి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నటరాజ్, ఎంపిడిఒ వెంకటరమణ, వైద్యాధికారి తేజస్విని, ఆర్.ఐ నేలకోటప్ప, రెవిన్యూ సిబ్బంది, కెజిబివి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జులై 17 ప్రభాతవార్త

రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని విధాలా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వతేదీన శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను తిరుపతి నుండి వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నగరంలోని జెఎన్‌టియు అడ్మిన్ బిల్డింగ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సెంటర్‌ను పరిశుభ్రంగా వుంచేలా చూడాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ మురళీకృష్ణ, డిఇ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి జెఇ బాలకాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.21 లక్షల వార్షిక వేతనంతో అమెజాన్‌కు ఎంపికైన విద్యార్థిని హర్షిత

- అభినరందించిన ఎన్ఎన్‌టియు విసి జసుదర్శన్‌రావు

విద్యార్థిని రక్షితాను అభినందిస్తున్న జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, జులై 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ విద్యార్థిని హర్షిత రూ.21 లక్షల వార్షిక వేతనంతో ప్రముఖ ఈకామర్స్ సంస్థ అమెజాన్‌లో ఉద్యోగం సాధించడం అభినందనీయమని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు కొనియాడారు. జెఎన్‌టియుఏలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో 2025 సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని ఎస్.హర్షిత అమెజాన్ సంస్థలో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్‌లో జెఎన్‌టియుఏ వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి విద్యార్థిని హర్షితాను అభినందించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏ కళాశాల విద్యార్థిని ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్‌లో రూ.21 లక్షల వేతనంతో ఉద్యోగం సాధించడం ఆనందించ దగ్గ విషయమన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించడం సులభతరం అవుతుందని హర్షిత నిరూపించిందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రేరణ, తోడ్పాటు అందిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో విసిఓఎస్‌డి దేవన్న, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ కిరణ్‌మయి, వైస్ ప్రిన్సిపాల్స్ వసుంధర, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాదింపులు లేని కూటమి ప్రభుత్వ పాలన

ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

సంక్షేమ పథకాలుగురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్ర ం జూలై 17 ప్రభాతవార్త

కక్ష్య సాదింపులు లేని కూటమి పాలన ప్రజలకు అందిస్తున్నాంని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యేబండారు శ్రావణీశ్రీ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియంపేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ వడియంపేట గ్రామ పంచాయితీలో 10లక్షల రూపాయలు సిసిరోడ్లు,10.59లక్షలతో కొత్త పైపు లైన్,బోరు మోటర్ ఏర్పాటుచేయడం జరిగింది.ఎంపీపీ నిధులతో 11లక్షలతో సీసీ డ్రైనేజులు ఏర్పాటు చేశామన్నారు.నేతన్నలకు ధీమా యేడాది పాలన గురించి వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ మగ్గం నేస్తున్న నేతన్న ఇంటికి వెళ్లి కొద్దిసేపు వారితో మాట్లడుతూ మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇస్తూన్నారా, చేతన్నలకు 50 సంవత్సరాలవారికి ఫింఛన్లు ఇస్తున్నారని అడిగి తెలుసుకుం టూ కాసేపు మగ్గం నేశారు.పక్కా ఇండ్ల నిర్మాణానికి అదనంగా రూ,50,000 అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడదన్నారు.అనంతరం వడియంపేట గ్రామానికి ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని విద్యుత్‌కు అంతరాయం లేకుండ చూడాలని గ్రామస్తులు కోరగా వారు సానుకూలంగా స ్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ సబ్ స్టేషన్‌కు స్థలం సేకరించాలని సంబందిత ట్రాన్స్‌కో ఎఇని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ దాసరి సునీత,సర్పంచు నాగార్జున, ఎంపీడిఓ సాల్మాన్‌రాజ్,తో పాటు వివిద శాఖల అధికారులు టిడిపి నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి,పోడరాళ్ళ రవీంద్ర,ఓబులపలి,పెద్దప్ప తదితిరులు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయండి

- విద్యుత్ శాఖ సిఎండి సంతోషరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

- తిరుపతిలోని కార్యాలయంలో సిఎండికి వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే



విద్యుత్‌శాఖ సిఎండి సంతోషరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జూలై 17 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సిఎండిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపి కార్యాలయంలో సిఎంసి సంతోషరావును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. నగరంలో కొన్ని చోట్ల అదనంగా సబ్ స్టేషన్లను నిర్మించాల్సి వుం దన్నారు. ఇప్పటికే స్థల సేకరణ కూడా చేస్తున్నామని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే నూతన ట్రాన్స్‌ఫార్మర్లు కూడా రూరల్ పరిధిలో ఎక్కువగా అవసరం వుందన్నారు. వాటిని కూడా మంజూరు చేయాలని కోరారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు ప్రజలకు ఇబ్బందికరంగా వుం దని వాటిని పూర్తిగా మార్చాల్సి వుందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సిఎండి సంతోషరావు సానుకూలంగా స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్ఈతో మాట్లాడి వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు.

సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గుర్రం లక్ష్మినారాయణ

గుర్రం లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

శింగనమల, జులై 17 ప్రభాతవార్త

శింగనమల మండల సింగిల్ విండో (సహకార బా ్యంకు) అధ్యక్షునిగా మండల పరిధిలోని నాయనవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మినారాయణ గురువారం మండల కేంద్రంలోని సహకార బ్యాంకు కార్యాలయంలో బాద్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన ముంతా లక్ష్మి, వెస్ట్ నర్సాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, చిన్ననాగముని, అక్బర్, బండమీదపల్లి చెన్నయ్య, మట్లగొంది నాగేంద్ర, ముంతా వెంకటేష్, ఎరిస్వామి, సొసైటీ ఉద్యోగులు సిఇఓ నారా యణ స్వామి, రసూల్, కుళ్లాయి స్వామి, రమణయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.